# 21

## సంఘము :

# దాని ఆర్థిక పరిస్థితులు

### మనం ఎందుకు యివ్వాలి

1. **దీవెనలన్నీ ఎవరి యొద్దనుండి వస్తాయి (యాకోబు 1:17)?**
2. **సమస్తం ఎవరి సొంతం (1 దినవృ. 29:11, 12)?**
3. **ప్రతి క్రైస్తవుడు ఏమైయున్నాడు? అతనినుండి ఏమి కోరబడింది (1 కొరింథీ. 4:1, 2; 1 పేతురు 4:10)?**
4. **అందరికి యివ్వబడిన ఆజ్ఞ ఏమి (మత్తయి 5:42; లూకా 6:30)? ప్రతి ఒక్కరు ఎందుకు పని చేయాలి (ఎఫెసీ. 4:28)?**

### ఇవ్వవలసినవారెవ్వరు

1. **ఇవ్వవలసినదిగా పౌలు ఎవరికి ఆజ్ఞాపించాడు (1 కొరింథీ. 16:2)?**
   - ఎ. "మీలో ప్రతివాడును" అనే మాటల వెనుక ఉన్న శక్తి ఏమి? ప్రతి క్రైస్తవుడు పురుషుడు, స్త్రీ, బాలుడు, బాలిక యివ్వవలెనా?
   - బి. తల్లిదండ్రులు పిల్లలకొరకు యివ్వవలెనా? వారు పిల్లలకొరకు యిచ్చినట్టయితే, పిల్లలకొరకు వారు బాప్తిస్మం పొందగలరా? ప్రభురాత్రి భోజనం కూడా వారికొరకు తీసికొనవద్దా? ప్రార్థించడం, పాటలు పాడడం కూడ చేయవద్దా?

### అందరు ఎలా యివ్వాలి

1. **ఒకని దాతృత్వం యొక్క పరిమితికి ఏది గురుతైయుంటుంది (1 కొరింథీ. 16:2)?**
2. **యూదయలో ఉన్న పరిశుద్ధుల అక్కరలు తీర్చడానికి అంతియొకయ సంఘం ఎలా యిచ్చింది (అపొ. 11:29)?**
3. **తన వారి కానుకలను దేవుడు ఎలా అంగీకరిస్తాడు (2 కొరింథీ. 8:12)?**
4. **కానుకలు ఎలా యివ్వకూడదు? అవి ఎలా యివ్వాలి (2 కొరింథీ. 9:7)?**
   - ఎ. ఇచ్చుటయందు సమర్పణ చేసినదెవరు (మార్కు 12:41బి, 44ఎ)?
   - బి. త్యాగపూరితంగా యిచ్చినదెవరు? ఎందుకు (మార్కు 12:42-44బి)? ఇచ్చుటలో - "ఇవ్వడం - యివ్వకపోవడం" అనే విధానాన్ని చర్చించు.

### ఎప్పుడు యివ్వాలి – దాని క్రమం

1. **ప్రతి ఒక్కరు ఎప్పుడు యివ్వవలెనని పౌలు చెప్పాడు (1 కొరింథీ. 16:2)?**
   - ఎ. ప్రతి క్రైస్తవుడు క్రమబద్ధంగా యివ్వవలసియుండలేదా? క్రమబద్ధంగా ఎందుకు యివ్వాలి (1 కొరింథీ. 16:2)?
   - బి. ఇచ్చేదంతా ఉద్దేశపూర్వకమైనదిగాను, ఆలోచనతో కూడిందిగాను, జ్ఞానయుక్తమయ్యిందిగాను ఉండవలసిందేనా?
   - సి. క్రమబద్ధమైన కానుకలు సమస్త లోటులను, దిగుళ్లను ఎలా తొలిగించుతాయి?
   - డి. "ఇస్తే యిచ్చేది, లేకుంటే లేదు" అనేది దోషభరితమైనది కాదా?

### ఇచ్చు పరిధి

1. **పేదలైన పరిశుద్ధులను జ్ఞాపకం చేసికోవలసిందెలా (అపొ. 2:45; 4:34, 35)?**
2. **ఫిలిప్పీ సంఘం ఎవరికి సహాయం చేసింది (ఫిలిప్పీ. 1:1; 4:14-16)?**
3. **సువార్తికులు పోషింపబడుట క్రిందికి ఎలా వస్తారు (1 కొరింథీ. 9:14; 1 తిమోతి 5:18)?**
4. **అవసరతలో ఉన్నవారితో సంఘం ఎలా సహవాసం చేయాలి (రోమా 12:13)?**
5. **ఇతరులకు సహాయం చేసే పరిధి ఎలా వ్యాపించిందో చూడు (లూకా 6:30; గలతీ. 6:10)?**

### దాతృత్వం యొక్క ధన్యత

1. **లూకా 6:38ని కంఠస్థం చేయి.**
2. **పరలోకంలో ధనం కూర్చుకొనడం ఎలా (మత్తయి 6:20, 21; 1 తిమోతి 6:17-19)?**
3. **సరిగా సమర్పించడం, హృదయాన్ని ఎలా శుద్ధీకరిస్తుంది (లూకా 11:41)?**
4. **సంతోషముగా యిచ్చువాడు, ఎలా దీవించబడతాడు (2 కొరింథీ. 9:6, 8, 9; గలతీ. 6:7, 8)?**
5. **దేవుని మహోత్కృష్టమైన ఈవి ఏది (2 కొరింథీ. 8:9)?**
6. **ఇచ్చువాని మీద క్రీస్తు ప్రభువు ప్రకటించిన ఆశీర్వాదమేమి (అపొ. 20:35)?**

### ఆలోచింపవలసిన సంగతులు

1. **యోగ్యమైన ఏ సంస్థయైనా, డబ్బు లేకుండ విజయవంతమై యుండగలదా? ఎలా?**
2. **ప్రతి క్రైస్తవుడు ఎంతో కొంత యివ్వాలని "సంకల్పించు"కోవాలా?**
3. **"ఒప్పందపు పద్ధతిలో" ఉన్న తప్పేమి? దాన్ని చర్చించు (2 కొరింథీ. 7:5)?**
4. **అవసరమైన "ఖర్చులకు వచ్చీ రానట్టు" యిచ్చే సంఘము దేవుని ఆనందింప జేయగలదా?**

**5. ప్రతి సభ్యుడు ఎంత యివ్వడానికి తీర్మానం కలిగియున్నాడో పెద్దలకు పరిచారకులకు తెలుసా?**

సంఘపు పనికి అది ఎలా అవకాశాన్ని కలిగించింది?

**6. పిసినారి, దురాశపరుడైన క్రైస్తవునికి ఏమి వస్తుంది (1 కొరింథీ. 6:9, 10)?**

**7. క్రైస్తవులపై దశమ భాగం బంధింపబడలేదని నీకు ఎలా తెలుసు (హెబ్రీ. 7:12)?**

ఎ. క్రైస్తవ దాతృత్వపు విధానాన్ని చర్చించు (1 కొరింథీ. 16:2).

బి. ఎక్కువ మంది క్రైస్తవులు పదియవ వంతును ఎందుకు అధిగమించాలి (హెబ్రీ. 7:11)?